తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
మంగళవారం 21 జనవరి 2025 | పేజీలు : 08
Follow :



# కాలుష్య కోరల్లో ఎలికట్ట

- విచ్చలవిడిగా పరిశ్రమల నుంచి రాత్రిపూట వెలువడుతున్న పొగ..
- తెల్లారేసరికి నీళ్లపై పారుతున్న (పొగ) కాలుష్యం..
- శ్వాస కోస రోగాలకు గురవుతున్న ప్రజలు..
- చోద్యం చూస్తున్న పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు..

**షాద్ నగర్, జనవరి 20 (జనంసాక్షి) :**
రంగారెడ్డి జిల్లాకు కూత వేటూ దూరం షాద్ నగర్ పరిధిలోని ఫరూక్ నగర్ మండలం ఎలికట్ట గ్రామం ఒకప్పుడు ప్రశాంతమైన వాతావరణం పాడి పంటలతో విరాజిల్లేది ఆ గ్రామం రానురాను కాలుష్యకరక పరిశ్రమలతో ప్రతి ఇంట్లో ప్రతి ఒక్కరి ఒంట్లో కాలుష్యం చేరిపోతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. కాలుష్య కారక పరిశ్రమలు వదులుతున్న పొగ కాలుష్యంతో శ్వాస కోస చర్మ సంబంధిత రోగాలకు గురవుతున్నారు ప్రజలు తెల్లారేసరికి ఇంటిముందర బకెట్లలో ఉన్న నీళ్లు పొగ కాలుష్యంతో నల్లగా మారుతున్నాయి ఇంటిపైన వేసిన తెల్లటి బట్టలు తెల్లారేసరికి నల్లగా మారిపోతున్నాయి పంచభూతాలు కలుషితమైన పరిస్థితి నెలకొంది ఇక మరోవైపు పశువులు కాలుష్యంతో నిండిపోయిన మేతను తిని మృత్యువాత పడిన ఘటనలు కోకొల్లోల్లు ఇంత జరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాల్సిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు గ్రామస్తులు ఎన్నోసార్లు సంబంధిత శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్తులు 5

## విద్య వ్యాప్తితోనే సమాజ సుభిక్షం



5

- సామాజిక మాధ్యమాలతో సంస్కారం విలువలు తగ్గిపోయాయి..
- విద్య, వైద్యానికి 80% నిధులు కేటాయించాలి
- గొప్ప చరిత్రకారుల విషయాలను సూచించే పుస్తకాలు అందుబాటులో ఉండాలి
- షాద్ నగర్ గ్రంథాలయానికి రూ 5లక్షలు కేటాయించిన మంత్రి
- షాద్ నగర్ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రంథాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం


జనంసాక్షి
లేక్ పార్కులో ప్రాణభయం



## సఫిల్‌గూడ లేక్ పార్క్‌లో ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదా?

### ప్రజావాణిలో ప్రశ్నించిన కార్పొరేటర్ శ్రావణ్

**మల్కాజిగిరి, జనవరి 20 (జనంసాక్షి) :**
సఫిల్ గూడ లేక్ పార్క్ ను త్వరితగతిన అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ సోమవారం మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమం లో డిప్యూటీ కమిషనర్ రాజుకు ఫిర్యాదు చేసి పార్కు కు వెళుతున్న వాకర్స్, చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారని జనంసాక్షి దిన పత్రికలో వచ్చిన పేపర్ క్లిప్పింగ్ లను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. హెచ్ఎండిఏ నిధులతో చేపడుతున్న వాకింగ్ ట్రాక్ పనులు నత్తనడకగా జరుగుతున్నాయని, చిన్నారులు ఆడుకునే ఆట వస్తువులు తుప్పు పట్టి విరిగిపోవడంతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్నారని అవి తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని

## జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతం పై మేయర్ ఆగ్రహం




5

## పార్టీల అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



# గ్రామసభలను ప్రజలు వినియోగించుకోవాలి

- అభ్యంతరాలు ఉంటే దరఖాస్తులను స్వీకరిస్తాం
- తలకొండపల్లి తహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్



**తలకొండపల్లి జనవరి20(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలనుసారం తలకొండపల్లి మండలంలో ఈనెల 21 నుండి 23 వరకు మండల వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ నాగార్జున,ఎంపీడీవో శ్రీకాంత్ తెలిపారు.సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో తాహసిల్దార్ ఎంపీడీవో మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాలు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు పథకాల్లో భాగంగా తలకొండపల్లి మండలంలోని 21 గ్రామపంచాయతీలలో జనవరి 21వ తేదీ నుంచి 23 తేది వరకు గ్రామాల్లో నిర్ధారించిన ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీ సమక్షంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా పథకంపై అధికారులతో కలిసి 21 గ్రామపంచాయతీలలో 5675 సర్వే నెంబర్లను విలేజి మ్యాపు,గూగుల్ మ్యాప్ ద్వారా భూ వివరాలను పరిశీలించడం జరిగిందన్నారు.వ్యవసాయానికి యోగ్యం కానీ 697 సర్వే నెంబర్లను మండలంలో గుర్తించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయానికి అనువైన భూములన్నింటికీ రైతు భరోసాను అందజేస్తున్నట్లు తెలిపారు.అనంతరం ఎంపీడీవో శ్రీకాంత్ మాట్లాడుతూ..ప్రభుత్వం సామాజిక ఆర్థిక కుల గణన సర్వే ఆధారంగా మండలంలో 735 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందన్నారు.అదేవిధంగా గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి 365 రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు.రేషన్ కార్డు ఉన్నవారు కుటుంబ సభ్యులను యాడ్ చేసుకోవచ్చని చెప్పారు.మండలంలో మొత్తం 12,511 ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసి ఉన్నారని,వీరిలో ఇల్లు లేకుండా,భూమి ఉన్నవారు 3006 మంది ఉన్నారని,ఇల్లు లేకుండా భూమి లేకుండా ఉన్న కుటుంబాలు 720 ఉన్నారని గుర్తించినట్లు తెలిపారు.అలాగే భూమి లేకుండా ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో కనీసం 20 రోజులు పనిచేసిన కుటుంబానికి సంవత్సరానికి 12,వేల,ను అందించేందుకుగాను మండలంలో మొదటి విడతగా 9 66 మందిని అధికారుల ద్వారా గుర్తించినట్లు తెలిపారు.ఈ నాలుగు పథకాలను ఈనెల 26,న ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇంకా ఏమైనా అభ్యంతరాలు గనక ఉన్నట్లయితే ప్రజలు గ్రామ సభలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.స్వీకరించిన దరఖాస్తులను ఈనెల 25 వరకు అధికారులతో పరిశీలించి అర్హులకు పథకాలను అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.అదేవిధంగా అధికారులు గ్రామసభలు పూర్తి చేసి నివేదికను మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాల్సిందిగా ఆదేశించారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి, ఇన్చార్జి ఎస్సై సీతారాం రెడ్డి, రెవిన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# సిపిఎం రాష్ట్ర బహిరంగ సభనుజయప్రదం చేయండి

### సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్

తాండూరు జనవరి 20 (జనంసాక్షి)భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు(సిపిఎం)రాష్ట్ర నాలుగవ మహాసభల సందర్భంగా 25 వ తేదీన నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం తాండూర్ మండల కేంద్రంలోని సిపిఎం రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర భవిష్యత్తు కోసం సకల జనుల సంక్షేమ కోసం జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగవ మహాసభలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. వివక్ష అంటరానితనం అసమానతలు లేని సమాజం కోసం నిరంతరం పోరాడుతూ అణగారిన జాతుల పక్షాన నికరబద్ధంగా నిలబడి పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ సిపిఎం మాత్రమేనని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య వైద్యం అందాలని రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పించాలని, భూమి లేని పేదలందరికీ భూమి పంపిణీ చేయాలని, బహుజనులకు జనాభా ప్రాతిపాదిక నిధులను కేటాయించి వారి సమగ్ర అభివృద్ధి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రణాళికబద్ధంగా ఉద్యమాలను చేస్తున్న సిపిఎం పార్టీకి అండగా నిలబడాలని కోరారు. ఈ మహాసభలకు సిపిఎం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు బృందాకారత్, బీవీ రాఘవులు సహా రాష్ట్ర నాయకత్వం హాజరవుతారని అన్నారు. 25 నుండి 28 వరకు 4 రోజుల పాటు మహాసభలు జరుగుతాయని,ఈ మహాసభలలో గత పోరాటాలను సమీక్షించి భవిష్యత్ పోరాటాలకు ప్రణాళికలు రూపొందిస్తామని తెలిపారు .25వ తేదీన ఐబీ నుండి ప్రజా ప్రదర్శన ప్రారంభమై సంగారెడ్డి పట్టణ పురవీధులలో ప్రజా ప్రదర్శన చేస్తూ పీఎస్ఆర్ గ్రౌండ్ లో భారీ బహిరంగ సభను నిర్వహిస్తామని తెలిపారు. ఈ బహిరంగ సభకు రైతులు, కార్మికులు, కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని ప్రజా సమస్యల పరిష్కరించాలని పేదలందరికీ ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వెంకట్, శ్రీనివాస్, హనుమంతు, బాలప్ప, దేవప్ప, లాలప్ప, నాగప్ప ఉన్నారు.

# సైబరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్య తలెత్తకూడదు





### ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి జోయల్ డేవిస్

శేరిలింగంపల్లి, జనవరి 20 (జనంసాక్షి) : సైబరాబాద్ కమిషనర్ పరిధిలో నిత్యం ట్రాఫిక్ పద్మవ్యూహంలో ఎంతోమంది ఇరుక్కొని సమిధలుగా మారుతున్నారని, సమస్యకు ఎక్కడో ఒకచోట ముగింపు పలకాల్సిన అవసరం ఉందని సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం జాయింట్ సిపి డాక్టర్ జోయల్ డేవిస్ పేర్కొన్నారు. ఈ మేరకు కమిషనరేట్ పరిధి ఫుడ్ డెలివరీ బాయ్స్, బైక్ టాక్సీ ప్రతినిధులు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిపి సోమవారం నిర్వహించిన ప్రత్యేక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాయింట్ సీపీ మాట్లాడుతూ స్విగ్గి, జొమాటో, జప్టో వంటి ఫుడ్ డెలివరీ సంబంధించిన వాహన యజమానులు, ఓలా, రాపిడో వంటి ద్విచక్ర వాహన దారులు రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాల నిలిపేస్తూ ట్రాఫిక్ సమస్య పెరగడానికి కారణం అవుతున్నారని కొద్దిగా పద్ధతి మారాల్సిన అవసరం ఉందని అన్నారు. బైకర్స్ ఇష్టానుసారంగా ట్రాఫిక్ నిబంధనలను తుంగలో తొక్కుతుండడంతో ఇతర వాహనదారులు, ప్రయాణికులు నిత్యం అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్ రూట్లో వాహనాలను నడపడం, మద్యాన్ని సేవించి బైకుల నడపడం తదితర చట్టవిరోధ కార్యక్రమాలను యదేచ్ఛగా కొనసాగించడం సరికాదన్నారు. నిర్దేశించిన ప్రాంతాలలో, ట్రాఫిక్కు అంతరాయం లేని ప్రదేశాలలో డెలివరీ పాయింట్లు ఏర్పాటు చేసుకొని ఒక క్రమ పద్ధతిలో వాటిని ప్రజలకు, వినియోగదారులకు అందించాలని, ఈ విషయంలో ట్రాఫిక్ పోలీస్ విభాగం అధికారులు కూడా భాగస్వాములు అవుతూ ద్విచక్ర వాహనదారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిపిఎస్ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ట్రాఫిక్ ఇబ్బంది కలగని రోడ్లలో రాకపోకలు సాగిస్తూ సహృద్భావ వాతావరణం పెంపొందేలా ఫుడ్ డెలివరీ బాయ్స్, పబ్లిక్ డ్రైవర్స్ సహకరించాల్సిన అవసరాన్ని ఆయన ఎత్తి చూపారు.

# పాఠశాల హెచ్ఎంపై దాడి చేసిన దుండగులను శిక్షించాలి

### టీఎస్ యూటిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన



**షాద్‌నగర్ (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా తుక్కుగూడ పాఠశాలలోని హెడ్ మాస్టర్ రాములపై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పిలుపులో భాగంగా ఫరూఖ్ నగర్ మండల టిఎస్ యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి బిజిలి సత్యం ప్రధానోపాధ్యాయులు జి.జనార్దన్ రెడ్డి ఉపాధ్యాయురాలు పారిజాత నిరసన తెలిపారు తుక్కుగూడ ప్రభుత్వ పాఠశాలలోకి కొందరు దుండగులు చొరబడి ప్రధానోపాధ్యాయుడు రాహుల్ పై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారని ఇలాంటి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజనవిరమ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టాలన్న ఉపాధ్యాయ సంఘాల సమిష్టి నిర్ణయంతో సోమవారం నాడు నిరసన చేపట్టారు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులను పైన దాడులకు పాల్పోయాడు సమంజసం కాదని హెచ్చరించారు ప్రభుత్వము అధికార యంత్రాగం స్పందించి దాడికి పాల్పడ్డ దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## స్థానిక ఎన్నికల్లో

# బీసీ రిజర్వేషన్ పెంచాలి



**బషీరాబాద్, జనవరి 20 (జనం సాక్షి)** స్థానిక ఎన్నికలలో బీసీ రిజర్వేషన్ పెంచాలని జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు శివ గౌడ్ అన్నారు.ఈ సందర్భంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సమగ్ర కులగన సర్వే చేపడతామని చెప్పారు. అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేశారు. జిఓ26లో 150 కోట్ల బార్జెట్ ను విడుదల చేశారు. పార్లమెంట్ ఎన్నికల కారణంగా వాయిదా వేసిన ప్రక్రియను మళ్లీ ప్రారంభించా లన్నారు. కులగణన చేయకుండా బీసీ రిజర్వేషన్లను పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే బీసీలు రాజకీయంగా నష్టపోతారని తెలిపారు.బీసీ రిజర్వేషన్లను పెంచి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

# క్రీడలతో శారీరక దారుఢ్యం

### మానసిక ఆరోగ్యం పెరుగుతుంది జిల్లా ఎస్పీనారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి) :** ఇంటర్ జోన్ లో గెలిచిన పోలీస్ క్రీడాకారులు అందరూ జోన్ తరుపున జనవరి 28 నుండి ఫిబ్రవరి 01 వరకు కరీంనగర్ లో జరగబోయే 3వ తెలంగాణ పోలీస్ గేమ్స్ పోలీస్ మీట్స్ లో పాల్గొంటారని వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు .వికారాబాద్ సంగారెడ్డి జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025లో గెలుపొందిన రెండు జిల్లాల పోలీస్ క్రీడాకారులకు ఛార్మినార్ జోన్ లోని ఇంటర్ జోన్ క్రీడపోటీలను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీనారాయణ రెడ్డి తెలిపారు. ముఖ్య అతిధిగా పాల్గొని జెండాను ఊపి పోటీలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ 2025 ఆన్యువల్ స్పోర్ట్స్, గేమ్స్ మీట్ లో జోన్ నుండి కోకో, కబడ్డీ, వాలీబాల్,టాగ్ ఆఫ్ వార్, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, ఫుట్బాల్, బాస్కెట్ బాల్ లలో పోటీలను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న క్రీడలు, ఆటలలో రాణిస్తున్న పోలీసులు ప్రతి ఒక్కరికీ స్ఫూర్తితో నిలవాలని, గేమ్స్ స్పోర్ట్స్ వలన పోలీసులకు మోటివేషన్ తో పాటు వాళ్లలోని నైపుణ్యాలను ప్రోత్సహించేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు, క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, క్రీడల్లో ఎంత ప్రతిభ కనబరిచారో ముఖ్యమని అన్నారు. ఈ క్రీడల ద్వారా మీ శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారని ఎస్పీతెలిపారు. క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణాధికారులను జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపి నారు. ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా వికారాబాద్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి,ఏఆర్ డిఎస్పి వీరేశ్, ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, ఆర్ఐ లు, ఎస్ఐ లు, ఆర్ఎస్ఐలు, సంగారెడ్డి జిల్లా పోలీస్ క్రీడకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదు అంతస్తులపై నుండి పడి హౌస్ కీపింగ్ మృతి

**రాజేంద్రనగర్, జనవరి 20 (జనం సాక్షి) :** వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తుండగా ఐదు అంతస్తుల భవనం పై నుండి పడి హౌస్ కీపింగ్ చేస్తున్న వ్యక్తి మృతి చెందాడు.. బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పురలో ని గిరిదారి ఆర్ట్ అపార్ట్మెంట్లో గత 27 రోజులుగా ప్రేమావతి పేటకు చెందిన మల్లేష్ (27) హౌస్ కీపింగ్ వృత్తి నిర్వహిస్తు న్నాడు. సోమవారం మధ్యాహ్నం విధుల్లో భాగంగా మరో వ్యక్తి ప్లంబర్ తో కలిసి వాటర్ ట్యాంక్ క్లీన్ చేస్తున్నాడు. ఈ క్లీనింగ్ చేస్తున్న క్రమంలో ఒక్కసారిగా పక్కనే ఉన్న పిట్టగోడ పై కూర్చునే ప్రయత్నం చేస్తూ కూర్చునే క్రమంలో అదుపుతప్పి గోడ కుప్ప కూలిపోవడంతో పక్కనే ఉన్న వెంటిలేషన్ కాళీ ప్రదేశం



నుంచి ఐదు అంతస్తుల పై నుండి సెల్లార్ కింది భాగంలో పడడంతో తలకు తీవ్రమైన గాయం అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందిన వెంటనే అక్కడికి చేరుకున్న రాజేంద్రనగర్ పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం పలు ఆధారాలు సేకరించి మృతదేహాన్ని ఉస్మానియా ఆసు పత్రికి తరలించారు. యాజమాన్యం సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం తోనే ప్రేమావతి చెందిన మల్లేష్ నిర్లక్షిణ్యంగా మృతి చెందాడని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. తమ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించాలని అపార్ట్మెంట్ వద్ద కుటుంబ సభ్యులు రోధిస్తూ డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై ఎస్సై కిషోర్ కేసు బుక్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సీసీ రోడ్లు నిర్మాణ పనులను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

**ఖైరతాబాద్, జనవరి 20 (జనం సాక్షి) :** గ్రేటర్ హైదరాబాద్ లో క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా మేయర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అనతి కాలంలోనే నెరవేర్చిన మేయర్ జూబ్లీహిల్స్ శ్రీనగర్ కాలనీ డివిజన్ లోని పలు కాలనీలలో ప్రజా సమ స్యల తెలుసుకొని అక్కడిక్కడే పరిష్కారం చేయా లనే సంకల్పంతో మేయర్ స్థానిక కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ జోనల్ కమిషనర్ ఇంజనీరింగ్, డిప్యూ టీ కమిష నర్లతో కలిసి పలు కాలనీలలో పర్యటిం చినప్పుడు ప్రజల నుంచి వచ్చిన విన్నపాలను సత్వరమే పరిష్కారం చేసారు.వెంకటేశ్వర నగర్ వార్డులో గల ప్రతాప్‌నగర్‌లో బైలైన్‌లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయ ని కాలనీ వాసులు విన్న వించారు.రోడ్ల పరిస్థితిని స్వయంగా చూసిన మేయర్ అన్ని బై లైన్ లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తామని హామీ ఇవ్వడంతో అట్టి హామీని నెరవేర్చేందుకు సోమవారం ఉదయం మొత్తం రూ.84 లక్షల వ్యయంతో (రూ. 45 లక్షల అంచనా వ్యయంతో, మరొకటి రూ.39 లక్షల అంచనా వ్యయంతో) సుమారు 7 బై లైన్ లలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దానం నాగేందర్, కార్పొరేటర్ మన్నె కవిత రెడ్డి లతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మేయర్



మాట్లాడుతూ... తన డివిజన్ లో కన్నా వెంకటేశ్వర నగర్ డివిజన్ లో ఎక్కువ పనులు మంజూరయ్యాయని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఇచ్చిన ఆర్థిక ప్రోద్బలంతో నగరంలో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడం జరిగిందన్నా రు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకున్న నేపథ్యంలో మహిళలు స్వయం సహాయక సంఘాలలో చేరాలని మేయర్ సూచించారు.
మహిళలు ఆర్థిక సాధికారత సాధించేందుకు జిహెచ్ఎంసి ప్రణాళిక సిద్ధం చేసినట్లు తెలిపారు. గ్రేటర్ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# నేటి నుంచి వార్డు కార్యాలయంలో వార్డు సభలు

**తుర్కయంజాల్ జనవరి 20 (జనంసాక్షి) :** మున్సిపాలిటీ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిర మ్మ ఇళ్ల దరఖాస్తుల పరిశీలన కోసం మంగళవారం నుంచి వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి తెలిపారు. అర్హుల నుంచి దరఖాస్తుల పరిశీలన కోసం, వార్డుల వారీగా వార్డు సభలను నిర్వహిస్తున్నామని అన్నారు. మంగళవారం రాగన్న గూడ, మునగనూరు, కోహెడ, తొర్రూర్,బ్రాహ్మణపల్లి పరిధిలోని సభలు నిర్వహిస్తామన్నారు. బుధవారం తుర్కయంజాల్, కమ్మగూడ, ఇంజాపూర్, ఉమర్‌ఖాన్‌గూడలో వార్డు సభలు నిర్వహిస్తామని అమరేందర్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా కొత్తగా ఎవరైనా రేషన్ కార్డులకు, ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఆధార్ కార్డు, కులం సహా పూర్తి చిరునామాతో వార్డు సభల్లో సంప్రదించాలని సూచించారు.

# తొర్రూర్ శ్రీ గోదారంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధి ఇస్తా



**తుర్కయంజాల్ జనవరి 20 (జనం సాక్షి) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రూర్ లోని శ్రీ గోదారంగనాథ స్వామి దేవాలయ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, తొలి దశలో రూ.30లక్షలతో రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం ఆలయ కమిటీ పాలకవర్గం ప్రమాణస్వీకారానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రంగారెడ్డి హాజరయ్యారు. చైర్మన్‌గా నల్లబోలు అనిల్‌రెడ్డి, డైరెక్టర్లు సంరెడ్డి వెంకటరెడ్డి, బాలగోని భూషణ్‌గౌడ్,మేకం ఎల్లయ్య, డప్పు సుమలత ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని సూచించారు. తోచినంత ఆర్థికసాయం చేసి ఆలయ నిర్మాణానికి తోడ్పాటు నందించా లన్నారు. విడతల వారీగా ఆలయానికి నిధులు కేటాయిస్తామన్నారు. త్వరలో గుట్టపైకి సీసీ రోడ్డు నిర్మిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ, మాజీ ఎంపీపీ మల్ రెడ్డి యాదిరెడ్డి, రాష్ట్ర యువ నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.




# హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థినికి ఆర్థిక సాయం

**శేరిలింగంపల్లి, జనవరి 20 (జనంసాక్షి) :**
పదవ తరగతి విద్యలో ఉత్తమ ప్రతిభను కనపరుస్తున్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులవల్ల ఫీజు చెల్లించలేని ఓ నిరుపేద విద్యార్థికి హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 20 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందజేయడం జరిగింది. ఈ మేరకు చందానగర్ హుడా కాలనీలోని హెూప్ ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ నిరుపేద అభాగ్యురాలైన మణిరూప అనే 10వ తరగతి విద్యార్థినికి ఆర్థికచేయూత అందించడం జరిగింది. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్ ప్రతినిధి తోపుగొండ మహిపాల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఇలా మణిరూపకు ఆర్థిక సహకారాన్ని అందించడం సంతోషాన్ని కలిగించిందన్నారు. ఆర్థిక కారణాల చేత ఓ మెరుగైన విద్యార్థి చదువు మధ్యలో ఆగిపోకూడదనే మానవతా దృక్పథంతో హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉడతాభక్తిగా తమవంతు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు. చదువుకు డబ్బు ఎప్పుడూ అడ్డుగా నిలవకూడదని, విద్యలో రాణిస్తున్న పదవ తరగతి విద్యార్థిని మణిరూప కు లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ హెూప్ బాసటగా నిలుస్తుందని హామీనిస్తూ ఇందులో భాగంగా విద్యార్థికి 20 వేల రూపాయల నగదును అందచేయడం జరిగిందన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ తమ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఉత్తమ విద్యార్థులను తమ క్లబ్ ద్వారా వివిధ రకాలుగా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ప్రతినిధులు మధుసూదన్ రెడ్డి, శాంతిభూషణ్ రెడ్డి, రెడ్డి ప్రవీణ్ రెడ్డి, గాలి కృష్ణ, బర్క మల్లేష్ యాదవ్, సింగ దాసరి రాజశేఖర్, మారం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల సుందరీకరణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం





## ● శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రతి కాలనీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : పిఎసి చైర్మన్ అరికెపూడి

**శేరిలింగంపల్లి, జనవరి 20 (జనంసాక్షి) :**
రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న చెరువులను పునరుద్ధరించడం, సుందరీ కరించడం ద్వారా తిరిగి వాటిని పునరుద్ధరించి వ్యవసాయ రంగానికి ప్రధమ ప్రాధాన్యతను కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి డివిజన్ పరిధి బర్లకుంట చెరువు సుందరికరణ, అభివృద్ధి పనులను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బర్లకుంట చెరువుకు త్వరలోనే మహర్దశ కలుగుతుందని, చెరువును సుందరికరణ, సంరక్షణ, అభివృద్ధి అనే ప్రాథమిక సూత్రాల పునాదులపై నిర్మాణాత్మక పనులను ప్రవేశపెట్టి అమలు చేయనున్నామన్నారు. బర్లకుంట చెరువు సుందరికరణలో భాగంగా చెరువుకట్ట పటిష్టం పరిచేలా ప్రత్యేక చర్యలు, మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేకంగా చెరువు చుట్టూ నిర్మించే మురుగు నీటి కాల్వ (యూజిడి) నిర్మాణం మరియు అలుగు మరమ్మత్తులు, చెరువు కట్ట బలోపేతంవంటి కీలక కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయనున్నామని ఆయన పునరుద్ఘాటించారు. వాకింగ్ ట్రాక్ వంటి పనులు చేపడుతామని, చెరువు సంరక్షణలో భాగంగా చెరువు చుట్టూ ఫెన్సిగ్ (కంచె) నిర్మాణం చేపట్టడం ద్వారా చెరువుకు మరింత రక్షణ లభిస్తుందని అరికపూడి భరోసాను వ్యక్తం చేశారు. త్వరలోనే అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి చెరువును సుందరంగా తీర్చిదిద్దడమే తమ ముందు ఉన్న ప్రధాన లక్ష్యం అన్నారు.

ఈ మేరకు నియోజకవర్గం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో 98 లక్షల రూపాయల నిధులతో సిసి రోడ్ల ఏర్పాటు, చందానగర్ డివిజన్ పరిధిలో కోటి 35 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన భూగర్భ డ్రైనేజీ పైప్లైన్ వ్యవస్థకు కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథరెడ్డి తో కలిసి సోమవారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ ఫలాలు అందాలంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సుదీర్ఘకాలం ప్రజా పాలనలో ఉండాలని ఆయన పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో పరిధిలోని ప్రతి వీధి, కాలనీ సమగ్ర అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని, ఇందులో భాగంగానే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో వందల కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను నియోజకవర్గానికి కేటాయింపజేసి అద్భుతమైన అభివృద్ధిని ప్రజలకు కానుకగా అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేదకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో కొనసాగాల్సిన అవసరం ఉందని చైర్మన్ అరికెపూడి గాంధీ వివరించారు.

కాగా శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలో శిల్పా గార్డెన్స్, క్రాంతి వనం, కేఎన్ఆర్ ప్రైడ్ కాలనీలో 98 లక్షల రూపాయలతో చేపట్టనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేయగా, చందానగర్ పరిధి విశ్వేశ్వరయ్య కాలనీలో 65 లక్షల రూపాయలతో, కెఎస్ఆర్ ఎంక్లేవ్ కాలనీలో 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు అరికపూడి తదితరులు శంకుస్థాపన గావించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# నియోపోలిస్‌లో రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రణాళికలు





- **పలు ప్రాంతాల్లో పర్యటించిన హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 20 (జనంసాక్షి):** హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ తో కలిసి సోమవారం రంగారెడ్డి జిల్లా కోకాపేట్, నియోపోలిస్,ఖానాపూర్ ప్రాంతాల్లో పర్యటించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి.రిజర్వాయర్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు.గోదావరి ఫేజ్-2 ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకుని ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు తరలించడానికి.. నియోపోలిస్ లో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, పంప్ హౌజ్, స్థానిక అవసరాల కోసం రిజర్వాయర్ నిర్మాణానికి స్థలం కావాలని కోరారు. అక్కడి నుంచి గ్రావిటీ ద్వారా పరిసర ప్రాంతాలకు సరఫరా చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఖానాపూర్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. మంజీరా, కృష్ణా, గోదావరి పథకాల ద్వారా ఎక్కడి నుంచి వచ్చే నీటినైనా ఇక్కడ నుంచి గ్రావిటీ ద్వారా నగరానికి సరఫరా చేసే అవకాశం ఉన్నందున.. భవిష్యత్తు అవసరాల కోసం ఇక్కడ రిజర్వాయర్, నీటి శుద్ధి కేంద్రాలు నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. అనంతరం గండిపేట్ నుంచి ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ వరకు ఉన్న కాండ్యూట్ ని ఎండీ పరిశీలించారు. కాండ్యూట్ కు రెండు వైపులా మెయింటెనెన్స్ రోడ్లు ఉన్నందున, ఆ భాగం వరకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అక్కడక్కడ జరుగుతున్న కాండ్యూట్ లీకేజీలను గమనించి.. వెంటనే వాటిని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ ప్రాంతంలో ఎక్కడైనా కాండ్యూట్ కబ్జాకు గురైనట్లు గమనిస్తే, జలమండలి విజిలెన్స్ అధికారుల సాయంతో తొలగించాలని పేర్కొన్నారు.అనంతరం కోకాపేట్ గ్రామంలోని జలమండలి రిజర్వాయర్ ప్రాంగణంలో నిర్మిస్తున్న ప్రెజర్ ఫిల్టర్స్ ను పరిశీలించారు. ఫిబ్రవరి 15 లోపు వీటి నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ ఫిల్టర్స్ ద్వారా నేరుగా కాండ్యూట్ నుంచి నీటిని సేకరించి శుద్ధి చేసి పరిసర ప్రాంతాలకు సరఫరా చేసే వెసులుబాటు ఉందన్నారు. వేసవి అవసరాల కోసం ఇక్కడ ట్యాంకర్ ఫిల్లింగ్ స్టేషన్ నిర్మాణానికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టెక్నికల్ డైరెక్టర్ సుదర్శన్, సీజీఎం రవీందర్ రెడ్డి, జీఎంలు, డీజీఎంలు, తదితర అధికారులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి**





**ఖైరతాబాద్, జనవరి 20 (జనంసాక్షి):** మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి ఆర్థిక స్వావలంబనతో మరింత ఉన్నతంగా ఎదగాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆకాంక్షించారు. సోమవారం ఖైరతా బాద్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను మేయర్ ప్రారంభించారు.ఎన్.బి.టి నగర్ ఎస్ ఎల్ ఎఫ్ -5 గణేష్ ఎస్ హెచ్ జి గ్రూప్ నకు రూ.10 లక్షల బ్యాంక్ లింకేజి రుణం మంజూరు కాగా, అందులో రూ.5 లక్షల తో ఐదు మంది మహిళలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ఏర్పాటు చేసుకున్నారు. అట్టి క్యాంటీన్ ను ప్రారంభించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ మహిళలను కోటీశ్వ రులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమం మహిళా సాధికారతను ప్రోత్సహిం చడానికి, స్త్రీలకు ఆర్థిక స్వావలంబన అందించ డానికి ఏర్పాటు చేయబడిందన్నారు. ఈ క్యాంటీన్ లతో స్థానిక మహిళలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు మహిళల ఆర్థిక స్థితిని మెరుగుపరచడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలు స్వయం ఉపాధి సాధించడానికి, సమాజంలో తమ స్థానం మరింత బలోపేతం చేసుకునేలా ఈ కార్యక్రమం సహాయ పడుతుం దన్నారు. నగరంలోని ఇతర ప్రాంతాల్లో కూడా ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రారంభించడానికి ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, యుసిడి అడిషనల్ కమిషనర్ చంద్రకాంత్ రెడ్డి, డిసీలు ప్రశాంతి, రజినీకాంత్ రెడ్డి, యుసిడి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆశా వెరోనికా, సిఓలు, ఆర్‌పిలు, ఎస్ఎల్ఎఫ్ లీడర్లు, ఎస్‌హెచ్‌జి గ్రూప్ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి

- **బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతను పాటించాలి**
- **కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ**
- **బాధిత కుటుంబాలకు ఎల్ఓసీ**
- **ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**



**తాండూరు జనవరి 20(జనంసాక్షి)** నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో ఎల్.ఎన్.ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సీనియర్ నాయకులు లొంక నర్సింలు మరియు వారి బృందానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అభినందనలు తెలిపారు.

**బ్రిడ్జి నిర్మాణంలో నాణ్యతను పాటించాలి.**

తాండూరు మండలంలోని బెల్కటూర్ గ్రామ సమీపంలో నిర్మాణంలో ఉన్న బ్రిడ్జి పనులను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి. పరిశీలించి, సంబంధిత అధికారులు,కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులలో నాణ్యతను పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా బ్రిడ్జి నిర్మాణం పనులు పూర్తి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తాండూరు పట్టణానికి చెందిన 110 మంది లబ్ధిదారులకు రూ.1,10,12,760 విలువ గల కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పట్టణానికి చెందిన మక్బూల్ అహ్మద్ కు (ఐదు లక్షలు) మరియు పెద్దేముల్ వాస్తవ్యులు వెంకటయ్య కు రూ.డెబ్బై ఐదు వేల ఎల్ఓసీ మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అయాం లోనే ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, లబ్ధిదారులు ఉన్నారు.

# రైతు భరోసాలో పాల్గొన్న చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ



మొయినాబాద్,జనవరి 20(జనం సాక్షి): ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలు అర్హులైన వారికి అందేలా సక్రమంగా పరిశీలన చేయాలని చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ అన్నారు. సోమవారం రైతు భరోసా పరిశీలన చివరి రోజు కావడంతో అజీజ్నగర్ గ్రామాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అజీజ్నగర్ రెవెన్యూ మ్యాప్ను పరిశీలించారు. ప్రభుత్వం ద్వారా రైతు భరోసా, ఇందిరమ్మ ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు సర్వే ఈ నెల 16 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ నెల 26న ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించినవి కాగా అధికారులు గ్రామ సభల్లో నిర్వహించిన పరిశీలన అర్హులైన వారిని గ్రామ సభల్లో తెలియపరచాలన్నారు. అజీజ్నగర్లో రైతు భరోసా కార్యక్రమం అధికారులు చేవడుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏఈవో సురేష్బాబు, మండల వ్యవసాయ అధికారి అనురాధారెడ్డి, ఆరి సుజిత్రెడ్డి, వ్యవసాయ అధికారులు సునిల్, కుమార్, రెవెన్యూ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్**

**మొయినాబాద్,(జనం సాక్షి):** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ మహేందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాకారం గ్రామంలో హనుమాన్ దేవాలయం ప్రాంగణాన్ని యువకులతో కలిసి పిచ్చి మొక్కలు, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరా లు శుభ్రం చేసుకోవడంలో అందరం కృషి చేసుకుందామన్నారు. పరిసరాల శుభ్రంతోనే క్రిములు, కీటకాలు రావని సూచించంఆరు. గ్రామంలో రోడ్లపై చెత్త వేయకుండా శుభ్రంగా ఉంచుకునేందుకు కృషి చేసుకుందామని ఆయన అన్నారు. కార్యక్రమంలో యువకులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరిస్తాం : ఆర్డిఓ చంద్రకళ





**చేవెళ్ల,జనవరి 20 (జనంసాక్షి) :** ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమన్వయాలను ఆయా శాఖల అధికారులకు పరిష్కరించేలా చూస్తానని చేవెళ్ల ఆర్డిఓ చంద్రకళ తెలిపారు సోమవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కి చేవెళ్ల డివిజన్లోని చేవెళ్ల, షాబాద్, శంకర్పల్లి, మొయినాబాద్, మండలాల నుంచి మొత్తం ఆరు ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ మాట్లాడుతూ... ప్రజావాణిలో అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిశీలించిన వెంటనే పరిష్కరించే కృషి చేస్తానని తెలిపారు. భూసమస్యలకు సంబంధించిన షాబాద్ మండలం నుండి 3, మొయినాబాద్ మండలం నుంచి 1 రుణమాఫీ కాలేదని , చేవెళ్ల మండలం నుండి రుణమాఫీ కాలేదని 1, గృహ జ్యోతికి సంబంధిం చిండి 1 ధర్మసాగర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గుర్రాల రాజిరెడ్డి గ్రామ మహిళలకు గృహ జ్యోతి పథకం అమలు కావడం లేదని, సమస్యను పరిష్కరించి వారికి పథకం అమలు అయ్యేలా చూడాలని పిర్యాదు చేశారు, మొత్తం ఆరు ఫిర్యాదులు అందాయని తెలిపారు. ఈ ఫిర్యాదులను సంబంధిత శాఖ అధికారులకు పంపి పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. సామాన్య ప్రజలు కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే అవసరం లేకుండా వారికి అందుబాటులో ఉండే విధంగా చేవెళ్ల ఆర్డిఓ కార్యాలయంలోనే ప్రజావాణి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రజావాణి నీ ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రాజశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సంధ్య, ఆపరేటర్ సర్దార్, ఫిర్యాదుదారులు తదితరులు ఉన్నారు.

# కాలుష్య కోరల్లో ఎలికట్ట

## కాలుష్యాన్ని నియంత్రించాలి



**కావలి శ్రీశైలం మాజీ ఎంపీటీసీ**

కాలుష్యకారక పరిశ్రమలు వదులుతున్న పొగా కాలుష్యంతో తమ గ్రామంతో శివారు ప్రాంతాలలో కూడా పంటలు పండక మేత మేసిన పశువులు మృత్యువాత పడుతున్నాయి సంబంధిత శాఖ అధికారులు స్పందించి కాలుష్యాన్ని నియంత్రించాలి..

## తక్షణమే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించి కాలుష్యకారక పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి



**బేగరి రాజు, ఎలికట్ట గ్రామస్తులు**

రాత్రి పగలు తేడా లేకుండా తమ గ్రామం పై కాలుష్యకారక పరిశ్రమ యాజమాన్యాలు కాలుష్యాన్ని వదులుతున్నాయని తక్షణమే పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు స్పందించి అలాంటి పరిశ్రమలపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారుల నిర్లక్ష్యం వల్లనే కాలుష్యకారక పరిశ్రమ యాజమాన్యాలు ఇలా అడ్డు అదుపు లేకుండా కాలుష్యాన్ని పొగను వదులుతున్నాయని దానివల్ల తమ గ్రామంలోనీ ప్రజలు అనేక రోగాలకు గురవడంతోపాటు పశువులు మృత్యువాత పడుతున్నాయి.

## కాలుష్యం వదులుతున్న పరిశ్రమలపై చర్యలు తీసుకొని వాటిని గుర్తింపు రద్దు చేయాలి

ఎలికట్ట గ్రామ శివారులో ఎలాంటి అనుమతులు లేకుండా కొన్ని కాలుష్య కారక పరిశ్రమలు అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా తీవ్రమైన కాలుష్యాన్ని పొగను వదులుతున్నాయని అలాంటి పరిశ్రమలపై సంబంధిత శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తమ గ్రామ ప్రజల కు అధికారులు న్యాయం చేయాలని గతంలో కూడా ఎన్నోసార్లు సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన ఇలా వచ్చి అలా వెళ్తున్నారు తప్ప ఫలితం మాత్రం శూన్యంగానే కనిపిస్తుందని అధికారులపై తమకు పెద్ద ఎత్తున అనుమానాలు కనిపిస్తున్నాయి.



**బుడ్డా నరసింహ**
మాజీ వార్డు మెంబర్

## పార్టీల అతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తా

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

**తుర్కయంజాల్ జనవరి 20 (జనంసాక్షి) :**

తురికేం నమ్మ మున్సిపాలిటీని పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో 24 వార్డులో దాదాపు రూ. 82కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ అనురాధతో కలిసి ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ పరిధిలో అత్యంత వేగంగా తుర్కయంజాల్ జనాభా విస్తరిస్తోందని అన్నారు. దీనికి అనుగుణంగా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పాలకవర్గం కృషి చేస్తోందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ఇటీవల రూ. 110కోట్లను ఇబ్రహీంపట్నం నియోజవకర్గానికి వచ్చాయని తెలిపారు. ఇందులో తుర్కయంజాల్‌కే అధిక నిధులు కేటాయించబోతున్నట్లు వెల్లడించారు. ప్రతి వార్డును అభివృద్ధి చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ తుర్కయంజాల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఆర్అండ్‌బీ నిధులతో అన్ని ప్రాంతాలకూ రోడ్లు వేయిస్తున్నామన్నారు. పురపాలిక పరిధిలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలు, సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా, చిల్డ్రన్స్ పార్కుల నిర్మాణం తదితర పనులు చేయిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టెస్కాబ్ వైస్ చైర్మన్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితధన్‌రాజ్‌గౌడ్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి,కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కొశిక ఐలయ్య, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, కాకుమాను సునీల్, బొక్క రవీందర్‌రెడ్డి, మర్రి మాధవి మహేందర్‌రెడ్డి, పుల్లగుర్రం కీర్తనావిజయానంద్‌రెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, రేవల్లె హరితయాదగిరి, నారని కవితశేఖర్‌గౌడ్, గుండా భాగ్యమ్మ ధన్‌రాజ్, మేతరి అనురాధ దర్శన్,నక్క శివలింగంగౌడ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, సామ భీంరెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), వెంకటేష్ యాదవ్, బొక్కక వంశీధర్ రెడ్డి, రాగ్య నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

## సఫిల్‌గూడ లేక్ పార్క్‌లో ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేదా?

కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రతీ కాలనీ లేపుట్‌లు ఉచితంగా ప్రజలకు అందుబాటు లోకి తీసుకురావాలని. దోమల నివారణ, శానిటేషన్‌పై దృష్టి సారించి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ను కోరారు. కార్పొరేటర్ శ్రావణ్ చేసిన ఫిర్యాదులను సంబంధిత అధికారుల తో చర్చించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని కమిషనర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నందు యాదవ్, మురళి గౌడ్, జోగు వెంకటేష్, రవి, వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## జీహెచ్ఎంసీ పార్కు స్థలం అన్యాక్రాంతంపై మేయర్ ఆగ్రహం

**హైదరాబాద్ సిటీ, జనవరి 20(జనంసాక్షి):**

జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 36లో జిహెచ్ ఎంసికి చెందిన పార్కు స్థలం అన్యాక్రాంతం పై మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం మేయర్ అన్యాక్రాంతం అయిన పార్కు స్థలాన్ని డిసి ప్రశాంతి, ఇతర విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. జూబ్లీ హిల్స్ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో గల పార్కు స్థలంలో బయట ఉన్న జిహెచ్ఎంసి బోర్డును ఓ ప్రైవేట్ వ్యక్తి తొలగించి అట్టి బోర్డును ఎవరికీ కనిపించకుండా పెట్టి జిహెచ్ఎంసి పార్కు స్థలంలో పైప్ లైన్ వేసి కూరగాయలు పండించుకుంటున్నట్లు పరిశీలినలో మేయర్ దృష్టికి వచ్చింది. పార్కు పక్క ఫ్లాట్ వ్యక్తి తన సరిహద్దులో పెద్ద ప్రహరీగోడ నిర్మించుకోవడంతో నిచ్చెన వేసుకొని పార్కులోకి దిగి ఖాళీ స్థలంలో కూరగాయలు పండించుకుంటున్నట్లు తెలిసింది. వెంటనే టౌన్ ప్లానింగ్ అధికారులు సర్వే చేసి పార్కు స్థలంలో ఉన్న కాంపౌండ్ వాల్, పార్కులోని కూరగాయల మొక్కలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని, జీహెచ్ఎంసీ బోర్డును యథావిధిగా ఏర్పాటు చేయాలని మేయర్ అధికారులను ఆదేశించారు. జిహెచ్ఎంసి పార్కు స్థలాన్ని గాని, ఖాళీ స్థలాలను అక్రమిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. క్రిమినల్ కేసులు పెట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ వెంట డిసి ప్రశాంతి, ఈఈ విజయ్ కుమార్, సహాయ వైద్య ఆరోగ్య అధికారి భార్గవ్ నారాయణ పాల్గొన్నారు.

# విద్య వ్యాప్తితోనే సమాజ సుభిక్షం

- సామాజిక మాధ్యమాలతో సంస్కారం విలువలు తగ్గిపోయాయి..
- విద్య, వైద్యానికి 80% నిధులు కేటాయించాలి
- గొప్ప చరిత్రకారుల విషయాలను సూచించే పుస్తకాలు అందుబాటులో ఉండాలి
- షాద్ నగర్ గ్రంథాలయానికి రూ 5లక్షలు కేటాయించిన మంత్రి
- షాద్ నగర్ సభలో మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా గ్రంథాలయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం

షాద్ నగర్ (జనంసాక్షి) సెల్ ఫోన్ కన్న ఓ మంచి పుస్తకం మిన్న ప్రతి ఇల్లు ఓ గ్రంథాలయం కావాలి విద్య వ్యాప్తితోనే సమాజం సుభిక్షంగా ఉంటుందనీ నిరు పెదలు కూడా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి విద్యతోనే సాధ్యం అవుతుందని సంస్కారం లేని జీవితం వ్యర్థమని,సమాజంలో చదువుకోక పోతే వినాశనం తప్పదని,గ్రంథాలయాలతో సమాజంలో నూతన మార్పు తీసుకురావచ్చుని దానికి విద్య ఎంతో అవసరమని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆహ్వానం మేరకు గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు మంత్రి జూపల్లి, ఎమ్మెల్సీ కోదండరాం, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మెన్ మధుసూదన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన చైర్మన్ కే. మదన్మోహన్ రెడ్డి తదితర పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఏర్పాటుచేసిన సభను ఉద్దేశించి మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక వ్యాఖ్యలు చేశారు. సమాజంలో గ్రంథాలయాల పాత్ర ఎంతో ముఖ్యమని మంత్రి అన్నారు. సమాజంలో ఎన్నో అవలక్షణాలు దుర్మార్గాలు నిత్యం చోటుచేసుకుంటున్న సమాచారాన్ని మీడియా ద్వారా తెలుసుకుంటున్నామని ఇది అత్యంత బాధాకరమని అన్నారు. దీనికి అన్నింటికీ కారణం చదువు లేకపోవడమే అని అన్నారు. విద్య వ్యాప్తి చెందితే సమాజం సుభిక్షంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అందుకే తాను తన నియోజకవర్గంలో విద్యా,వైద్యానికి 80 శాతం నిధులను కేటాయిస్తానని ఆ తర్వాతే మిగతా పనులను చూస్తానని స్పష్టం చేశారు. సంస్కారం లేని జీవితం విద్య రెండు వ్యర్ధమని అన్నారు. చదువుతోపాటు సంస్కారం కూడా నేర్పించాలని సమాజానికి సూచించారు. సంస్కారం లేకుండా సమాజంలో సంస్కృతి, సంప్రదాయాలు నిర్వీర్యం అయిపోయాయని అన్నారు. దీనికి ఫలితమే మనం రోజు మీడియాలో జరిగే దుర్మార్గాలు చదువుతున్నామని అన్నారు. వాట్సప్, ఫేస్బుక్ పలు సామాజిక మాధ్యమాలలో నిత్యం మంచి కన్నా చెడే ఎక్కువ ప్రభావితం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. సమాజంలో వేగవంతంగా మార్పు రావాలంటే విద్యను ప్రోత్సహించి గ్రామీణ ప్రాంతాలలో కూడా గ్రంధాలయాలు వెలిసేలా చూడాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా డిజిటలైజేషన్ చేయడం గొప్ప పరిణామం దానికి ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని అన్నారు. షాద్ నగర్ గ్రంథాలయానికి తన శాఖ తరపున 5 లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ధైర్యవంతులు, సాహసీలులు, పోరాటయోధులు, స్వతంత్ర సమరయోధులు, ఉద్యమకారుల చరిత్ర గురించి తెలిసే పుస్తకాలు సమాజంలో ఎక్కువగా రావాలని వాటిని చదవాలని సూచించారు. సమాజంలో చిన్న చిన్న విషయాలకు యువత అఘైత్యాలకు పాల్పడుతుందని గుర్తు చేశారు. దీనివల్ల చదువుల్లో ఫెయిల్ అయితే ఆత్మహత్యలు చేసుకోవడం ప్రేమ వికటిస్తే ఆత్మహత్యకు పాల్పడడం,లేదా చంపడం లాంటి అవ లక్షణాలు సమాజంలో కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లు ఖర్చుపెట్టి మహాను భావుల విగ్రహాలు పెడుతున్నామని కానీ వారి ఆశయాలను మాత్రం పాటించడం లేదని విచారం వ్యక్తం చేశారు. సమాజంలో జీవన విధానం ప్రస్తుతం ధ్వంసం అవుతుందని దీని నుండి బయటపడాల్సిన అవసరం ఉందన్నారు. జీవితాన్ని మంచి ప్రణాళికలతో ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. 90 శాతం మంది అప్పుల కొలిమిలో కూలిపోతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమాజంలో పౌరుల అలవాట్లు మారాల్సిన అవసరం ఉందన్నారు. ఆడంబరాలకు ఆర్భాటాలకు వెళ్లి ఆర్థిక విధ్వంసానికి గురికావుకూడదని అన్నారు. ప్రతి ఇంట్లో ఒక లైబ్రరీ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. విద్య వైద్యానికి పెద్దపీట వేయాలని ఆ తర్వాతే మిగతావి చూడాలని మంత్రి సూచించారు.

### చరిత్రను సృష్టించగల సత్తా గ్రంధాలయాలదే..

**ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

చరిత్రను మార్చగల,సృష్టించగల సత్తా గ్రంథాలయాలకు ఉంటుందని సమాజంలో ఏ మార్పు అయిన గ్రంథాలయాల ద్వారా సాధ్యపడుతుందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామిరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ గ్రేడ్ వన్ శాఖ గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ సభకు ఎమ్మెల్సీ కోదండరాం విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సభను ఉద్దేశించి ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్రను మార్చిన ఘనత గ్రంథాలయాలకు కూడా ఉందని అన్నారు. పుస్తకం హస్త భూషణం అని,పుస్తకానికి ప్రపంచంలోనే ఒక ప్రత్యేక ప్రాధాన్యత ఉందని అన్నారు. ఎక్కడ ఏ పుస్తకాలు లభించక పోయిన గ్రంథాలయాలు మనకు అవసరమైన పుస్తకాలు విజ్ఞానం ఎంతగానో లభిస్తుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. గ్రంథాలయాల నుండి ఎందరో ఎదిగారని ఎన్నో ఉన్నత స్థితుల్లో ఉన్నారని గుర్తు చేశారు. గ్రంథాలయాలను అభివృద్ధి చేయడం ఎంతో కీలకమైన అంశమని ఇది గురుతరమైన బాధ్యత అని గుర్తు చేశారు. ప్రజలకు ప్రభుత్వానికి ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా పూర్తి సమాచారాన్ని అందజేసే విధంగా గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని ముఖ్యంగా వర్తమాన అంశాలపై ఇక్కడ విద్యార్థులకు నగర పౌరులకు ప్రత్యేకంగా బోధన ఏర్పాటు చేయాలని సూచించారు. రాజ్యాంగం ఏర్పడి 75 ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా దీనిపై కూడా ప్రత్యేక కార్యక్రమాలను గ్రంథాలయాల ద్వారా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ప్రతి మండలంలో కొన్ని ముఖ్యమైన గ్రామాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు అయ్యేలా కృషి చేయాలని ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,రఘునాయక్, బాలరాజ్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులున్నారు .

## పోస్టల్ ప్రమాద బీమాను సద్వినియోగం చేసుకోవాలి

### ప్రమాద బీమా 10 లక్షల చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జనవరి 20(జనంసాక్షి):** పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో రూ.399 చెల్లిస్తే ఏడాది వరకు రూ.10 లక్షల వరకు ప్రమాద బీమా కల్పిస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని బీమా చేసి ధీమాగా ఉండాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మండలంలోని ఖానాపూర్ పంచాయతీ పరిధిలోని కర్కస్ తండా,కు చెందిన సభావత్ కృష్ణ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు.అతను పోస్టల్ శాఖలో బీమాను చేసి ఉన్నారు.సోమవారం పోస్టల్ శాఖ నుంచి మంజూరైన ప్రమాద బీమా 10,లక్షల చెక్కును సభావత్ మన్నికి పోస్టల్ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,పోస్టల్ శాఖ అందించే ఈ అద్భుతమైన పథకాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు.ఈ కార్యక్రమంలో తపాలా శాఖ ఎస్పీ భూమన్న,రాష్ట్ర పొల్యూషన్ బోర్డు మెంబర్ బాలాజీ సింగ్,పిఎసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్లు అంజయ్య గుప్తా,అజీమ్,ఖానాపూర్ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్,నరసింహ,మాజీ ఉపసర్పంచ్ రవి నాయక్,సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య,రవీందర్ యాదవ్,డిగ్రీ కృష్ణ, రాజేందర్, గోపాల్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్లో మొదటి పుట్టినరోజు



**చేవెళ్ల,జనవరి 20 (జనంసాక్షి) :** చేవెళ్ల మండలం గుండాల గ్రామంలో డాక్టర్ నరేశ్ కుమార్, లావణ్య దంపతుల కుమారుడు ఇషాన్ మొదటి పుట్టినరోజు వేడుకలను చేవెళ్ల మండలం గుండాల గ్రామంలోని ప్రైమరీ స్కూల్లో విద్యార్థుల మధ్య నిర్వహించారు. అనంతరం బాబు పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. తన బాబు మొదటి పుట్టినరోజును పాఠశాలలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని నరేష్ కుమార్ దంపతులు అన్నారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు కేకు పంచిపెట్టారు. పాఠశాలలో పుట్టినరోజు వేడుకలు జరపడం పట్ల గ్రామస్తులు నరేష్ దంపతులను అభినందించారు.

# నేటి నుంచి గ్రామ సభలు

- పారదర్శకంగా ప్రభుత్వ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక
- అధికారులు అలసత్వం చేస్తే కఠిన చర్యలు
- వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి):**
నేటి నుండి 24 వరకు గ్రామ సభలను ఖచ్చితంగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని గ్రామ సభలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు, లబ్ధిదారుల ఎంపిక అనేది నిరంతర ప్రక్రియ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యంప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ అంకితభావంతో పని చేయాలనిజిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ , అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్ ల తో కలిసి జిల్లా కలెక్టర్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పథకాలపై ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల నాలుగు సంక్షేమ పథకాల అమలును జనవరి 26న ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని, గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, టెంట్లు ,మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, మెడికల్ టీం అందుబాటులో ఉండాలని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై నాలుగు పథకాలకు నాలుగు రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని, ఎక్కువ గ్రామా పంచాయతీలు ఉన్నచోట ఉదయం 9.30 నుండి 12 30 వరకు , మద్యాహ్నం 1.30 నుండి 3 30 వరకు గ్రామ సభలను ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణంలో నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, సమస్యాత్మక సమస్యలకు సామరస్యంగా, సానుకూలం గా సమాధానం ఇవ్వాలని, ఆదేశించారు.

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, ఎంతో జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీనివాస్, డిపిఓ జయసుధ , డిఎస్ఓ మోహన్ బాబు, పిడి హౌసింగ్ కృష్ణ, వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, ఎడి సర్వే ల్యాండ్ అధికారి, ఇతర జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, తహసీల్దార్లు,మండలాల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి యువకుల పాత్ర కీలకం

**కూకట్ పల్లి జనవరి 20(జనంసాక్షి):**
కాంగ్రెస్ పార్టీ మనుగడులలో యువత పాత్ర కీలకం అని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. యువజన కాంగ్రెస్ నాయకులు మొయిస్ ఆరిఫ్ హమీద్ ఆధ్వర్యంలో మూసాపేటకు చెందిన పదుల సంఖ్యలో యువకులు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువా కప్పి అయన పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధిలో యువత చురుకుగా ఉండాలన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన నవీన ఆదర్శ విద్యార్థులు

**కొడంగల్, జనవరి 20 (జనం సాక్షి)** కొడంగల్ పట్టణ కేంద్రంలో నవీన ఆదర్శ హైస్కూల్ విద్యార్థులు హైదరాబాద్,ఇతర ప్రాంతాలను సందర్శించేందుకు విజ్ఞాన విహార యాత్రకు తరలివెళ్లారు. హైదరాబాద్‌లోని సాలార్జంగ్ మ్యూజియం, జలవిహార్, వరంగల్ కోట,వేయి స్తంభాల గుడి, భద్రకాళి టెంపుల్, రామప్ప టెంపుల్, సమ్మక్క సారక్క, జంపన్న వాగు, యాదాద్రి టెంపుల్ సందర్శించారు. విజ్ఞాన విహారయాత్రలో విద్యార్థులు వివిధ ప్రదేశాలను సందర్శించడం వలన విజ్ఞానం వినోదం పెరిగిందని ఇలాంటి ప్రదేశాలు చూడడం ఎంతో సంతోషంగా ఉంది అన్నారు.ప్రిన్సిపాల్ డివీ నరేష్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, స్కూల్ ఫౌండర్ లక్ష్మి వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు బయలు దేరేమని తెలిపారు.







## మా గ్రామాన్ని మున్సిపాలిటీలో కలుపకూడదు

### నాయకులకు అధికారులకు ఊరెళ్ళ గ్రామ ప్రజలు విన్నపం

**చేవెళ్ల,జనవరి 20 (జనంసాక్షి) :** ఊరెళ్ళ గ్రామస్తులమైన గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయకూడదని నాయకులకు అధికారులకు ఊరెళ్ళ గ్రామ ప్రజలు విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఊరెళ్ళ చేవెళ్ల గ్రామానికి బౌగోళికంగా సుమారు 5కిలోమీటర్ల దూరం ఉందని. ఊరెళ్ల గ్రామం కన్నా అతి చేరువలో ఉన్న కందవాడ, మల్లారెడ్డిగూడ, పామెన, పల్గుట్ట తదితర గ్రామాలను మున్సిపాలిటీలో కలుపకుండా రాజకీయ ఒత్తిడిలకులోనై కేవలం మా గ్రామాన్ని మున్సిపాలిటీలో విలీనం చేయడం తగదన్నారు. ఊరెళ్ల గ్రామం పట్టణీకరణకు అనుకూలంగా లేదన్నారు. కేవలం గ్రామీణ వ్యవస్తకు మాత్రమే అనుకూలంగా ఉందన్నారు. ఉరెళ్ల మొత్తం గ్రామ ప్రజలు వ్యవసాయ దారులుగా, వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తుంటారు. ఊరెళ్ల గ్రామంలో సుమారు 300 మందికి పైగా ఉపాధి హామీ కార్డులుండి వారందరు ప్రతి సంవత్సరం ఉపాధి పనులు చేసుకుంటున్నారు. నాయకులు స్వార్థ రాజకీయాల కోసం సామాన్య ప్రజలను ఇబ్బంది పెట్టొద్దన్నారు. గ్రామ ప్రజల అభిప్రాయాలు సూచనలు పరిగణలోకి తీసుకొని మాగ్రామాన్ని దయచేసి మున్సిపాలిటీలో కలుపకూడదని గ్రామ యువత కొర్కుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత కావలి శ్రీనివాస్, ఉబ్బటి బీరప్ప, క్యాసాని కరుణాకర్, క్యాసాని పవన్, క్యాసాని శ్రావన్, బండ్ల బాస్కర్, జి కరుణాకర్, శ్రీకాంత్, క్యాసాని రంజిత్, కరికె సుధాకర్ తదతరులు ఉన్నారు.



## పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: కార్పొరేటర్ మీనా

**మల్కాజిగిరి,జనవరి20(జనంసాక్షి)**

పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నేరెడ్ మెట్ డివిజన్ బిజెపి కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి కార్యకర్తలకు సూచించారు. డిఫెన్స్ కాలనీలోని బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ స్థాయి పార్టీ సమావేశాన్ని కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాల్గొని నేరేడ్‌మెట్ డివిజన్ అధ్యక్షుడిగా నియమితులైన ఆదిత్యకు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించారు, అనంతరం పార్టీ సభ్యుల సహకారంతో డివిజన్‌లో భవిష్యత్తు ప్రణాళికలు, సాధించాల్సిన లక్ష్యాలను చర్చించారు.రాబోయే రోజుల్లో నేరేడ్‌మెట్, యాప్రాల్‌లో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చెయ్యాలని కార్పొరేటర్ సూచించారు.ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి ,గోపు రమణ రెడ్డి,ప్రసన్న, సత్యనారాయణ, పంకజ్ శ్రీనివాసన్, రాజి రెడ్డి,శ్యామ్, ఆకారం సాయి, ఆల్బర్ట్, రాధా కృష్ణ, సురేష్, గ్రీజ, సుమలత, మహిళా నాయకులు,పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మార్పీఎస్, ప్రజాసంఘాల ముఖ్య నాయకుల సమావేశం

**కొడంగల్ ,జనవరి 20 (జనం సాక్షి):** వేల గొంతులు లక్షల డబ్బుల మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా కొడంగల్ పట్టణ కేంద్రంలో మంగళవారం ఉదయం 9 గంటలకు రెడ్డి బసిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ముఖ్య కార్యకర్తల సమావేశనికి కొడంగల్ నియోజవర్గం నుండి గ్రామ గ్రామాన ముఖ్య కార్యకర్తలు, ప్రజాసంఘాల, రాజకీయ పార్టీల నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు అందరు సమయానికి హాజరై విజయవంతం చేయగలరని ఎమ్మార్పీఎస్ మరియు ప్రజా సంఘాలు నాయకులు కోరారు.

## ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- ఇబ్రహీంపట్నం ప్రజావాణిలో అర్జీ
- జర్నలిస్ట్ యూనియన్ నాయకులు లక్ష్మయ్య



**ఇబ్రహీంపట్నం, జనవరి 20 (జనం సాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జర్నలిస్ట్ సంఘం నాయకులు లక్ష్మయ్య ప్రజావాణిలో ఆర్డిఓ. అనంతరెడ్డికి వినతి పత్రం.ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంద్రమ్మ ఇళ్ల కేటాయింపులో. జర్నలిస్టులకు చోటు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నో సంవత్సరాల నుండి నిరుపేదలుగా ఉంటూ జర్నలిస్టు వృత్తిలో పనిచేస్తున్న ప్రతి జర్నలిస్టుకు ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ప్రతి రిపోర్టర్ కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇండస్థలాలు ఇచ్చి అట్టి స్థలాలలోనే. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు.

## మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావును కలిసిన బిజెపి నేత ఎత్తరి రమేష్



**కూకట్ పల్లి జనవరి 20(జనంసాక్షి ):** మాజీ రాజ్యసభ సభ్యుడు భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యుడు గరికపాటి మోహన్ రావును ఆల్విన్ కాలనీ భారతీయ జనతా పార్టీ డివిజన్ నూతన అధ్యక్షుడు ఎత్తిరి రమేష్ వారి నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షుడు ఎత్తరి రమేష్ ని గరికపాటి మోహన్ రావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గరికపాటి మోహన్ రావు మాట్లాడుతూ అల్విన్ కాలనీ డివిజన్ ప్రజల కోసం నిత్యం అందుబాటులో ఉండి వారి అవసరాలను తీర్చడానికి కృషి చేయాలని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను నాయకులను అనుసంధానం చేసుకొని రాబోవు కార్పొరేటర్ ఎలక్షన్లలో ఆల్విన్ కాలనీ డివిజన్ లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయాలని, రాజకీయపరంగా బీసీ నాయకుడిగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఓ బి సి మోర్చా ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ ఆసుపత్రిలో రోగుల నరకయాతన





- సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఉన్న ఆసుపత్రిలో మందుల కొరత
- డయాగ్నస్టిక్ ఉన్న వివిధ రకాల పరీక్షల నిలిపివేత
- సకాలంలో రోగులకు అందని వైద్య పరీక్ష రిపోర్టులు
- రోగులకు అందని కెసిఆర్ న్యూట్రిన్ కిట్
- మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్

**వికారాబాద్ జిల్లా బ్యూరో జనవరి 20 (జనం సాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు నరకయాతన పడుతున్నారని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఆరోపించారు. సోమవారం వికారాబాద్ ఏరియా ఆసుపత్రి సందర్శించి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటుచేసిన కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ . కెసిఆర్ కిట్ కిట్టును కాంగ్రెస్ పార్టీ అధికారంలో పూర్తిగా నిలిపి వేసిందని అన్నారు. తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు రోగుల సౌకర్యార్థంసెంట్రల్ డ్రగ్ స్టోర్ ని వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయించడం జరిగిందని అన్నారు .కానీ డ్రగ్స్ స్టోర్ అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు సకాలంలో మందులు అందడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం నుంచి మందుల సరఫరా జరగడం లేదా లేక మందులు ఏమైనా మాయమవుతున్నాయా అని అనుమానం వ్యక్తం చేశారు.వికారాబాద్ ప్రభుత్వాసుపత్రి లోని డయాలసిస్ సెంటర్ ని, డయాగ్నస్టిక్స్ సెంటర్ ని, బ్లడ్ బ్యాంకు ఉన్న రోగులకు ఉపయోగపడడం లేదని అవి నాలుగు నెలలుగా బ్లడ్ బ్యాంకు లోని ఫ్రిడ్జ్ పనిచేయడం లేదని పేషంట్లు తెలియజేశారని ఆయన వివరించారు. బ్లడ్ క్యాంపులు పెట్టి బ్లడ్ సేకరించటానికి పరికరాలు సరిగ్గా పనిచేయడం లేదని అన్నారు . తమ ప్రభుత్వ హయాంలో రోగులందరికీ దాదాపుగా 100 రకాల పరీక్షలు ఉచితంగా చేయడానికి డయాగ్నస్టిక్ సెంటర్ ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.రంగారెడ్డి జిల్లాకు సంబంధించిన 8 ప్రైమరీహెల్త్ సెంటర్ లు వికారాబాద్ జిల్లాకు సంబంధించి 32 మొత్తం 40 ప్రైమరీ హెల్త్ సెంటర్లని అనుసంధానం చేయడం జరిగిందని వివరించారు. 40 ప్రైమరీ హెల్త్ సెంటర్లకు సంబంధించి రోగులు ఇబ్బంది పడకూడదు అనే ఉద్దేశంతో వాహనాలను పెట్టి మరీ, నమూనాలు సేకరించి, సేకరించిన నమూనాలకు సంబంధించిన పరీక్ష రిపోర్టులను తిరిగి అదే ప్రైమరీ హెల్త్ సెంటర్ కి చేరేలా చూడడం జరిగిందన్నారు.కానీ ఇప్పుడు ఇక్కడ ఉన్న పరిస్థితులు చూస్తే, మిషన్లు పనిచేయడం లేదు, వాటిని పట్టించుకునే నాథుడు లేడు, అధికారుల పర్యవేక్షణ లోపించిందని ఆరోపించారు.బ్లడ్ శాంపిల్స్ తీసుకొని 12 రోజులు గడుస్తున్నా కూడా ఇప్పటికీ రిపోర్ట్ లు అందడం లేదని పేషెంట్లు వాపోతున్నారని అన్నారు.దీంతో పేషెంట్లు ప్రైవేటు ఆసుపత్రిలకి వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు చెల్లించాల్సి వస్తుందని వాపోతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అమ్మ ఒడి పథకం ద్వారా ఒక్క రూపాయి కూడా ఖర్చు లేకుండా గర్భవతుల బాలింతల సంరక్షణ కోసం ప్రభుత్వ వాహనాలు పెట్టి ఇంటి నుండి ఆసుపత్రి కి తీసుకు వచ్చి, అవసరం అయినా అన్ని పరీక్షలు ఉచితంగా చేసి, తిరిగి వారిని ఇంటి దగ్గర దింపేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని వారు సొంత డబ్బులతో ప్రైవేట్ వాహనాల్లో రావలసిన గత్యంతరం ఏర్పడిందని అన్నారు. అప్పటి ముఖ్యమంత్రి కెసిఆర్ గర్భవతులకి కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ అలాగే తల్లి బిడ్డ సంరక్షణ కోసం కెసిఆర్ కిట్ అందించి వారి ఆరోగ్యం మీద ద్రుష్టి సారించారు. కానీ ఎంతో అవసరం అయినా కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ కెసిఆర్ కిట్ ను ప్రస్తుత ప్రభుత్వం అందించటం లేదన్నారు.డాక్టర్లు మందులు బయటికి రాసిస్తున్నారని పేషెంట్లు వాపోతున్నారు. సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఇక్కడ ఉండగా మందులు బయటకు రాయాల్సిన పరిస్థితి ఎందుకొస్తుంది మందులు రావడం లేదా ఒకవేళ వస్తే పేషెంట్లకు అందడం లేదా అని అన్నారు.

స్కానింగ్ బయటకు రాస్తున్నారని పేషెంట్లు చెప్తున్నారు, ఇక్కడ వస్తున్న పేషెంట్లు చాలామంది పేదవారు ఉంటారు కాబట్టి ప్రభుత్వం దీని మీద ద్రుష్టి పెట్టకపోవడం దురదృష్టకరం అన్నారు.ఇప్పటికైనా సీఎం వీటి మీద దృష్టి పెట్టి రోగులకు ఎక్కడ కూడా ఇబ్బంది కలుగకుండా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, గోపాల్, రామస్వామి, సీనియర్ నాయకులు గంగారం వెంకట్, బూరుగుపల్లి శ్రీనివాస్ రెడ్డి, మర్పల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, వికారాబాద్ మండలం మైనారిటీ సెల్ అధ్యక్షులు గయాజ్, వికారాబాద్ పట్టణ మైనారిటీ జనరల్ సెక్రటరీ అఫ్జల్ పాషా (షకీల్), యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, జైపాల్ రెడ్డి సోషల్ మీడియా అధ్యక్షులు అనిల్, మల్లేష్, నాయకులు గాండ్ల మల్లికార్జున్, మంచన్ పల్లి సురేష్, సుభాన్ రెడ్డి, గోపి, సంగమేష్, దత్తు, మల్లేష్, రమణ, సురేష్ గౌడ్, పడిగల్ల అశోక్, సుభాష్, ప్రభాకర్ రెడ్డి, అల్లపురం శ్రీనివాస్, మహిపాల్ నాయక్, నర్సింహా, రాజు, మర్పల్లి జైపాల్, వెంకటాపూర్ తండా శ్రీను, సత్యనారాయణ, కిషోర్, సోను రాథోడ్, సిద్దులూర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మా సమస్యలను తీర్చండి అంటు వినతి



**కీసర , జనవరి 20(జనం సాక్షి):** జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ యాంటీ జేఏసీ మరియు యాక్టివ్ మెంబర్స్ కలిసి జిహెచ్ఎంసి కార్యాలయంలో జరిగే ప్రజావాణిలో వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న చుట్టు ప్రక్కల ప్రాంతాల ప్రజల సమస్యలను పట్టించుకోని వాటిని తీర్చుటకై జిహెచ్ఎంసి కమిషనర్ మరియు అధికారులు సమయం ఇవ్వాలని కోరుతూ వారికి వినతి పత్రాన్ని అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ నారాయణ్ ,సంజీవరెడ్డి,సమ్మిరెడ్డి, స్వర్ణ,రామకృష్ణ, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు




**కొడంగల్ ,జనవరి20(జనం సాక్షి):** దుద్యాల మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దుద్యాల మండలం నాయకులు, మడిగె శ్రీనివాస్, జావీద్, వెంకటయ్య, రమేష్, నర్సింలు గౌడ్, మేకల రాజు, జహీర్ భాయ్, రాములు, నరసింహులు కుదురుమళ్ళ, నిస్సార్, కొనగల చంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 163 ఆర్జీలు

- ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలి
- జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి

**హైదరాబాద్ సిటీ, జనవరి 20 (జనంసాక్షి):** ప్రజావాణికి ప్రజల నుండి వచ్చిన విన్నపాలకు ప్రాధాన్యతనిచ్చి సమస్యల సత్వర పరిష్కారానికి చొరవ చూపాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి అధికారులకు సూచించారు. జిహెచ్ఎంసి ప్రధాన కార్యక్రమంలో సోమవారం ప్రజావాణి కార్యాలయానికి గ్రేటర్ లోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదులు అందాయి. డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి లతో కలిసి కమీషనర్ అర్జీలను స్వీకరించారు. ప్రజావాణి ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3 ఫిర్యాదులు, కార్యాలయానికి 55 విన్నపాలు రాగా అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 30, ట్యాక్స్ విభాగానికి 5, ఎఫ్ఏ విభాగానికి 4, యుబిడి 3, ఇంజనీరింగ్ (మెయింటెనెన్స్), శానిటేషన్, హెల్త్, వెటర్నరీ, ఎస్టేట్స్ విభాగాలకు రెండు చొప్పున రాగా, ల్యాండ్ అక్విజిషన్, విజిలెన్స్, అడ్మిన్ విభాగాలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 108 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి 47, సికింద్రాబాద్ 24, శేరిలింగంపల్లి 14, చార్మినార్ 9, ఎల్బీనగర్ 6, ఖైరతాబాద్ 8 ఆర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, రఘు ప్రసాద్, అశోక్ సామ్రాట్, వేణుగోపాల్ రెడ్డి, విజిలెన్స్ ఏ ఎస్ పి శ్రీనివాస్, అడిషనల్ సిసిపి గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, సిఎంహెచ్ఓ డా పద్మజ, సిఇ కోటేశ్వరరావు, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డిప్యూటీ సిఇఓ పనస రెడ్డి, రెవెన్యూ జెసి మహేష్ కులకర్ణి, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో అమ్డాపూర్ మాజీ సర్పంచ్ చంద్రకళ మృతి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి, నాయకులు

**మొయినాబాద్ జనవరి 19(జనం సాక్షి):** కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ అమ్డాపూర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ షాపురం చంద్రకళ ఆదివారం ఉదయం మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నఆమె మృతి చెందడంతో జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మాజీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, నాయకులతో పాటు పెద్ద ఎత్తున తరలివచ్చి నివాళులు అర్పించారు. అదే విధంగా మాజీ హెూంమంత్రి సబితాఇంద్రారెడ్డి అమ్లాపూర్ గ్రామాన్ని సందర్శించి ఆమెకు పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమ్లాపూర్ గ్రామంలో యువజన సంఘం నాయకులు గాంధీ చౌరస్తా వద్ద ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దీంతో మాజీ సర్పంచ్, ఎంపిటిసిగా పని చేసిన చంద్రకళ చేసిన సేవలు గుర్తు చేస్తు ఆమెకు ఘన నివాళులు అర్పించారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ జనవరి 20 (జనం సాక్షి) :**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలో దాదాపు 8 కోట్ల 69 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు, బీటీ రోడ్డు, భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, నిజాంపేట్ మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలోని భవ్య ఆనంద్ అపార్ట్మెంట్ నుండి హిల్ కౌంటి వరకు సిసి రోడ్డు, హిల్ కౌంటీ నుండి రాజీవ్ గాంధీ నగర్ వరకు సిసి రోడ్డు, జయదీపిక ఎన్క్లేవ్ నుండి పూజిత ఎంక్లేవ్ వరకు సిసి రోడ్డు పనులు, తెలుగు యూనివర్సిటీలో బీటీ రోడ్డు పనులు, ప్రగతి నగర్ ప్రధాన రహదారిలో బీటీ రోడ్డు పనులు తదితర అభివృద్ధి పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్, కొలను శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సాబిర్ అలీ, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, గాజుల సుజాత, ఆగం రాజు, ప్రణయ ధనరాజ్ యాదవ్, రాఘవేందర్రావు, బుర్ర దేవి చందు, రవి కిరణ్, పైడి మాధవి, కో ఆప్షన్ సభ్యులు ఏనుగు అభిషేక రెడ్డి, సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, రంగరాయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జై భీం యూత్ సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన క్యాలెండరు ఆవిష్కరణ

శామీర్ పేట్ ( జనం సాక్షి )
కేశ్వపుర్ గ్రామంలో జై భీమ్ యూత్ సేవా సంఘం మొదటి వార్షికోత్సవం, జై భీమ్ సేవా సంఘం 2025 నూతన క్యాలెండర్ ను సోమవారం రోజు యూత్ నాయకులు ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా జై భీమ్ సంఘం సంయుక్త కార్యదర్శి బుడిగే ఇస్తారి, కేశ్వపుర్ గ్రామ మాజి సర్పంచ్ ఉడుత వెంకటేశం,రైతు కమిటీ చైర్మన్ ఎడ్ల సుధాకర్ రెడ్డి, రెడ్డి జాగృతి వ్యవస్థాప కులు బుట్టెమ్ గారి మాధవ రెడ్డి, బిల్ల విజయ కుమార్, పల్లపు రాం బాబు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశ్వపుర్ జై భీమ్ యూత్ సేవా సంఘం అధ్యక్షుడు బుడిగే రఘు, ఉపాధ్యక్షుడు బుడిగే ముత్యాలు, జనరల్ సెక్రటరీ బుడిగే యాదగిరి, బుడిగే పరశురాం, కార్య నిర్వాహక సభ్యులు దాసరి నగేష్, నిర్వాహక సభ్యులు దాసరి కుమార్, సంఘం సభ్యులు బుడిగే ఈశ్వర్, బుడిగే శంకర్, మాల్యల ప్రవీణ్,బుడిగే యాదయ్య. అంతకు ముందు గ్రామంలో శివాజీ,గాంధీ విగ్ర హాలకు జ్ఞాన మాల వేసి డప్పులతో ర్యాలీ నిర్వహించారు.

## బొంరాస్ పేట మండలంలో నేటి నుండి ఈనెల 24 వరకు గ్రామసభలు

### తహశీల్దార్ పద్మావతి,ఎంపీడీవో వెంకన్ గౌడ్

బొంరాస్ పేట, జనవరి 20 (జనం సాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించేందుకు సర్వే ముగిసింది. సర్వే జాబితాపై ఈనెల 21 నుండి 24 వరకు మండల పరిధిలోని పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ పద్మావతి, ఎంపీడీవో వెంకన్ గౌడ్ తెలిపారు. 25న అర్హులైన లబ్ధిదారుల పత్రాలు సిద్ధం చేసి 26న పంపిణీ చేయనున్నారు. ఇప్పటివరకు రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకొని లబ్ధిదారులు గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించేందుకు అవకాశం ఉంటుందన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన



**హయత్ నగర్, జనవరి 20 (జనం సాక్షి) :** గత నెలలో తుక్కుగూడ ప్రధానోపాధ్యాయులు కంబాలపల్లి రాములు పై పైశాశికంగా దాడి చేసి విద్యార్థి, ఇతరులకు ప్రధానోపాధ్యాయుల చే కాళ్ళు మొక్కించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టియుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చుమల్ల వెంకన్న నల్ల బ్యాడ్జ్ లతో నిరసన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పాఠశాలలో జరుగటం శోచనియమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గురు – శిష్య బంధానికి, ఫాసిస్ట్ శక్తులు మసి పూసి మారేడు కాయ చేశారాని, అలాంటి దుష్ట శక్తులను, అల్లరి మూకాలను పాఠశాలలోకి ప్రవేశించకుండా చట్టం చెయ్యాలని, భాద్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కాలేజీ టీచర్స్ అసోసియేషన్ కాలమని ఆవిష్కరణ



**హయత్ నగర్, జనవరి 20 (జనం సాక్షి) :** హయత్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ క్యాలెండర్ 2025 ను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నమెంట్ కాలేజ్ టీచర్స్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ డాక్టర్ ఆనందం దుర్గాప్రసాద్, జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీపతి నాయుడు, యూనిట్ ప్రెసిడెంట్ డాక్టర్ శేఖర్, సెక్రెటరీ డాక్టర్ బి నరసింహ, ట్రెజరర్ డి మక్ల, మహిళ సెక్రటరీ డాక్టర్ వెంకటలక్ష్మి, కళాశాల అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ యాదగిరి, డాక్టర్ గంగాధర్, రమాదేవి, డాక్టర్ శశిధర్, డాక్టర్ బాల నరసింహ, డాక్టర్ వెంకటేశ్వర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల అవగాహన సదస్సు



**హయత్ నగర్, జనవరి 20 (జనం సాక్షి) :** హయత్ నగర్లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో కామర్స్, బిజినెస్ మేనేజ్మెంట్, వినియోగదారుల క్లబ్ల ఆధ్వర్యంలో వినియోగదారుల హక్కులు, బాధ్యతలు అనే అంశంపై సదస్సు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. వినియోగదారుల అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ బదియుద్దీన్ అహ్మద్, డీన్ అఫ్ కామర్స్ బిజినెస్ మేనేజ్మెంట్, మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ, హైదరాబాద్ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారుల హక్కులతో పాటు బాధ్యతలను కూడా నిర్వర్తించాలన్నారు. వినియోగదారులకు ఎక్కడైనా మోసపోతే వాళ్ళు వినియోగదారుల ఫోరం లో అభ్యర్థించి పరిష్కారాన్ని పొందవచ్చని తెలియజేశారు. కళాశాల వినియోగం వినియోగదారుల సమన్వయ కర్త డాక్టర్ సుబ్రహ్మణ్యం వినియోగదారుల చట్టం 2019 గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కామర్స్ విభాగాధిపతి డాక్టర్ పి రమాదేవి, డాక్టర్ శారద దేవి, డాక్టర్ సత్యనారాయణ, ఎన్ బాల, వి ఇందిరా, వి శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ బి నరసింహ, డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ అవేజు, మహబూబ్, డాక్టర్ శ్రీపతి నాయుడు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిఎన్డి స్పోర్ట్స్ జోన్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, జనవరి 20(జనం సాక్షి) :** హయత్ నగర్ లోని ప్రియదర్శిని కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన "డిఎన్డి స్పోర్ట్స్ జోన్"ను హయత్నగర్, మన్సురాబాద్ డివిజన్ల కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, కొప్పుల నరసింహారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్పోర్ట్స్ జోన్ ఏర్పాటు చేసినా మోహిత్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. కాంక్రీట్ జంగల్ గా మారిన నేటి పట్టణాలలో యువకులకు క్రీడా స్థలాలు కరువయ్యాయని అన్నారు. బాక్స్ క్రికెట్ స్టేడియాలు యువతకు ఆనందంతో పాటు, ఆరోగ్యాన్ని ఇస్తాయని, ఔత్సాహిక క్రికెటర్లకు బాక్స్ క్రికెట్ స్టేడియాలు ఎంతో దోహదపడతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు, యువకులకు, కాలనీవాసులకు స్పోర్ట్స్ జోన్ నిర్వాకులు మోహిత్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు హయత్ నగర్ మాజీ సర్పంచ్ కందల ప్రతాప్ రెడ్డి, బిజెపి మల్కాజ్గిరి పార్లమెంటు జాయింట్ బండారి భాస్కర్, బద్దం రవీందర్ పాల్గొన్నారు.

## మాజీ న్యాయమూర్తి కుటియా దేవాలయం సందర్శన



హైదరాబాద్ సిటీ, జనవరి 20 (జనంసాక్షి): బొల్లారం లోని రిసాల బజార్ కుటియా దేవాలయం ను మాజీ మంత్రి పినాకి చంద్ర ఘోష్ సోమవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఎన్సీ కె.శ్రీనివాస్, ఆలయ అధ్యక్షుడు కె విజయ్కుమార్, కమిటీ సభ్యులు కెజి రాజు, హరిబాబు, ఉదయ్కుమార్, రాజ్కుమార్, కిరణ్కుమార్, మోహన్రావు, భీమ్రావు,కె రవి కుమార్ పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఉదయ్ కిరణ్ వెన్నల ఫౌండేషన్ దాతృత్వం



**హయత్ నగర్, జనవరి 20 (జనం సాక్షి) :** మన్సూరాబాద్ డివిజన్ లో ఉన్న ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ వారు 500 లీటర్ల సింటెక్స్ వాటర్ ట్యాంక్, క్యారం బోర్డ్, క్రికెట్ బ్యాట్, స్పోర్ట్స్ కి సంబంధించిన పరికరాలను జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహ్మా రెడ్డి ని ఆహ్వానించి పాఠశాల ఉపాధ్యాయులు, ఫౌండేషన్ నిర్వాహకుల చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరే టర్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కొరకు ఆలోచించి ప్రభుత్వం చిన్న చూపుగా వ్యవహరిస్తున్న ప్రభుత్వ పాఠశాలలపై సొంత ఫౌండేషన్ల ద్వారా తమకు తోచినంత, విద్యార్థుల భవిష్యత్తు కొరకు విద్య, స్పోర్ట్స్ లలో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ముందుండాలని మంచి ఆలోచనలతో ముందుకు వచ్చిన ఉదయ్ కిరణ్ ఫౌండేషన్ వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల ను ఎలాంటి అభివృద్ధి చెయ్యకుండా, యువతను మద్యం మత్తులో ఉండే విధంగా డ్రగ్స్ కు అలవాటు చేసి వైన్స్, బార్లను ప్రోత్సహించే విధంగానే ముందుకు కొనసాగింది. కానీ కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఏమైనా మార్పులు చేస్తుందేమో అని అనుకుంటే ముందున్న ప్రభుత్వం కన్నా హీనంగా ఉన్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవితా రెడ్డి, ఉదయ్ కిరణ్ వెన్నెల ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కిరణ్, శ్రీకాంత్, నరేందర్ బిజెపి నాయకులు శంకరయ్య, మునగాల హరీష్ రెడ్డి, నాంపల్లి రామేశ్వర్, యంజాల్ జగన్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమం

**ఖైరతాబాద్, జనవరి 20 (జనంసాక్షి) :** మహిళా దక్షత సమితి, బన్సీలాల్ మలానీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ 8వ బ్యాచ్ బీఎస్సీ నర్సింగ్ విద్యార్థుల దీపం వెలిగించే కార్యక్రమాన్ని సోమవారం కాలేజీ క్యాంపస్ లో ఘనంగా నిర్వహించినట్లు మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు డాక్టర్ సరోజ్ బజాజ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఆదాయపు పన్ను కమిష నర్ డాక్టర్ శ్రీనివాస్ రావు(ఐఆర్ఎస్), గౌరవ అతి థులుగా హిందీ మిలాప్ మేనేజింగ్ ట్రస్టీ విష్మా వీర్, సింధు హాస్పిటల్స్ మెడికల్ ఇమేజింగ్ చీఫ్ డా. జ్వాలా శ్రీకళ, పారిశ్రామికవేత్త సుభాష్ గోయెంకా హాజరైనట్లు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదాల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ





**నాచారం( జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకం, వృత్తిదారుల సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్, రాష్ట్ర సలహాదారి భేరి రామచంద్ర యాదవ్, తెలంగాణ రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం వ్యవస్థాపకులు సౌధాని బుమన్న యాదవ్ అధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, మాజీ ఎంపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మందాడి అంజన్ కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేసి అనంతరం గొర్రె కాపరుల సమస్యలపై వినతి పత్రం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 18 శాతం ఉన్న గొల్ల కురుమలకు రాజకీయ రంగంలో రిజర్వేషన్లు ఇవ్వాలని ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ కార్పొరేషన్ చైర్మన్లు నామినేటెడ్ పోస్టులు సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, మల్లన్న దేవాలయాలకు చైర్మన్‌లు, గొర్రె కాపరులకు ప్రమాదవ శాస్తూ మరణిస్తే జీవిత బీమా ద్వారా కుటుంబానికి 10 లక్షలు ఇవ్వాలని 80% సబ్సిడీ ద్వారా మినీ పాల డైరీలు ఇవ్వాలని, పిడుగుపాటుకు చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ద్వారా నష్ట పరిహారం ప్రతి జీవానికి 5000 అందించాలని చదువుకున్న గొల్ల కురుమ యువతి యువకులకు పశుసంవర్ధక శాఖలో ఉద్యోగ అవకాశాలు కలిపించాలని గొర్రెలు మేకలు మేపుకొనుటకు అడవిలో హక్కును కల్పించాలని ప్రతి మండలంలో వార సంత ఏర్పాటు చేసి కమ్యూనిటీ హాల్లకి నిధులుకేటాయించాలని ప్రతి జిల్లాకు ఒక మాంస విక్రియ మార్కెట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు మధు యాదవ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు చేగొండ రాజన్న యాదవ్, సంతోష్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, మహేష్ యాదవ్, రాజేష్ యాదవ్, ఎంకే రాజేష్, వెంకటేష్ నాయకులు పాల్గొన్నారు.

# అధునాతన ఆటోమోటివ్ శ్రేణిని ప్రదర్శించిన ఎల్గీ



**ఖైరతాబాద్, జనవరి 20 (జనంసాక్షి) :** దేశంలోని ప్రముఖ గ్యారేజ్ పరికరాల తయారీదారు, ఎల్జీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ అయిన ఏటీఎస్ ఎల్గీ, భారత్ మొబిలిటీ ఎక్స్‌పో-2025లో అధునాతన ఆటోమోటివ్ సర్వీస్ సొల్యూషన్‌ల యొక్క అద్భుతమైన శ్రేణి 'ది ఆటో ఎక్స్‌పో కాంపో నెంట్స్ షో-25'ను ప్రదర్శించిందని ఏటీఎస్ ఎల్గీ ఎండీ ప్రవీణ్ తివారి సోమవారం నగరంలో విడుద ల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ.. ఈనెల 18 నుండి 21 వరకు యశోభూమిలో జరిగిన ఆటో ఎక్స్‌పో కాంపో నెంట్స్ షోలో ఆవిష్కరించినట్లు తెలిపారు. అత్యాధునిక, స్థిరమైన, విశ్వసనీయ పరిష్కారాలతో ఆటోమో టివ్ సేవా పరిశ్రమను పునర్ నిర్వచించడమే తమ దార్శనికత అని అన్నారు.

# సీత రామ చంద్ర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

**మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్**



శామీర్ పేట్ ( జనం సాక్షి )
తుంకుంట మున్సిపాలిటీలోని దేవర యంజాల్ శ్రీ సీత రామ చంద్ర స్వామి ఆలయంను కాంగ్రెస్ ప్రభుత్వంలో సుందరంగా తీర్చిదిద్దుతామని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. సోమవారం రోజు తుంకుంట మున్సిపాలిటీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దేవరయాంజాల్ శ్రీ సీతా రామ చంద్ర స్వామి దేవస్థానానికి నూతన కమిటీలో చైర్మన్ గా పేండం లక్ష్మి నారాయణ, ధర్మ కర్తలుగా వలందాస్ మురళి గౌడ్, హరగోపాల్, భారతి, కొండల్ రెడ్డి, హరికృష్ణ,జగదీష్ గౌడ్ లను ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, అతిథులుగా హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, కమీషనర్ వెంకట్ గోపాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు యాదవ్ లను శాలువాలతో సన్మానించ గా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మల పల్లి నరసింహులు యాదవ్, తూంకుంత మున్సిపాలిటీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం ఏబీ బ్లాక్ అధ్యక్షులువేణు గోపాల్ రెడ్డి, వేముల మహేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొన్నం తరుణ్ గౌడ్,టీపీసీసీ సెక్రటరీ పీసరి మైపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజీబ్రుద్దీన్,మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్,శామీర్ పేట్ మండల్ అధ్యక్షులు వై ఎస్ గౌడ్, మేడ్చల్ మండల్ అధ్యక్షులు రమణ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సి పాలిటీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర రాహుల్ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గం ముఖ్య నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారిణి డోలి కృష్ణవేణి కన్నుమూత



**అల్వాల్, జనవరి 20(జనం సాక్షి):** మలిదశ ఉద్యమకారిణి డోలి కృష్ణవేణి సుధీర్ అనారోగ్యంతో సోమవారం ఉదయం 5:30 గంటలకు మృతి చెందినట్టు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. కృష్ణవేణి సుధీర్ కుటుంబం మొత్తం మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నది. ముఖ్యంగా, మాజీ ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పై ఉన్న అభిమానంతో ఉద్యమంలో పాలుపంచుకున్నారని అన్నారు. ఆమె కోరిక మేరకు కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. ఆమె అంత్యక్రియల్లో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, ఉద్యమకారులు పుట్నాల కృష్ణ, చంద్రశేఖర్, ఢిల్లీ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభలో నూతన సంక్షేమ పథకాల అర్జీల స్వీకరణ

**శంషాబాద్, జనవరి 20 (జనంసాక్షి )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ నూతన సంక్షేమ పథకాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు, నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఈ నెల తేదీ 21-01 -2025 నుండి 24-01-2025 వరకు నాలుగు పథకాలకు సంబంధించిన ప్రతి గ్రామపంచాయతీలలో గ్రామసభలో అర్జీలను పంచాయతీ కార్యదర్శి స్వీకరిస్తారు. కావున అర్జీలు గ్రామ సభలో నాలుగు సంక్షేమ పథకాలకు అర్జీలను సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి తీసుకుంటారు.